94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18


అష్రఫ్ మెటర్నిటీ,ఇ.ఎన్.టి.& మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మొహిద్దీన్ ఎస్టేట్, సెయింట్ జోన్స్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, అధికార్ హోటల్ దగ్గర, విజయవాడ - 520010

లాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును
సంతానం లేనివారికి ఆధునిక పద్ధతులలో చికిత్స కలదు.
Ph :0866 247508
స్కానింగ్ సౌకర్యం కలదు.
చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు చేయబడును
డా॥ ఎం.ఎ.రహమాన్
(M.S.Ent)
Regd.no. 15645
చెవి, ముక్కు,గొంతు వ్యాధుల నిపుణుల
డా॥ అఫ్రఫిన్ సయ్యద్
M.D.(OB&GY)
Gynacologist &Obstrecian
infertilify Specialist, Regd. no 15977
ప్రసూతి & సంతాన సాఫల్య వైద్య నిపుణులు


# రాజధాని వార్తలు

Voice of Voiceless


మీరు తప్పకుండా.. తల్లిదండ్రులవుతారు
సంతానరాహిత్యంతో బాధపడుతున్న కుటుంబాల్లో పసిపిల్లల చిరునవ్వులు చిందించిన నక్షెన్పుల్ డాక్టర్
Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
B.A.M.S
ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వైద్యులు
Ph : 90329 90138,93939 90138
e mail:dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
opposite balaji temple, Seethammadhara, Visakhapatnam


అమరావతి సంపుటి : 3 సంచిక 30, పేజీలు 4 వేల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 16- ఆదివారం 22 ఏప్రిల్, 2018

వివరాలు2లో...



బ్రీడింగ్ సీజన్‌తో మత్స్యవేటకు విరామం

వివరాలు3లో...



గౌతమ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

వివరాలు4లో...



ప్రజా వంచన ..



వర్షాకాలంలో చెరువులు, వాగులు, వంకలను నీటితో నింపడం ద్వారా వేసవిలో నీటి సమస్యను అధిగమిం చడంలో ప్రభుత్వానికి ప్రత్యేక కార్యాచరణ లేకపోవడం వల్లే సమస్య తాండవిస్తోందనే విమర్శలు ఉన్నాయి.

# పాతాళానికి భూగర్భజలం

## గుంటూరు శివారులో వెయ్యి అడుగుల లోతులో....

- పల్నాడులో 200 అడుగుల కింద..
- పెదకూరపాడు గొంతెండుతోంది!
- పల్లెలకు జలగండం
- ఎడారులను తలపిస్తున్న మునేరు

**రాజధాని ప్రతినిధి, గుంటూరు/పెదకూరపాడు,నందిగామ :** రాజధాని అమరావతి ప్రాంతంలో భూగర్భ జలాలు పాతాళానికి చేరాయి. బోర్లతో వేల అడుగులోతు వరకు శోధించినా జల జాడ కానరావడం లేదు. వేసవితాపం పెరుగుతున్న తరుణంలో ప్రజలతోపాటు అధికారులు ఆందోళన చెందుతున్నారు. బావులపై ఆధార పడుతున్న జిల్లావాసులకు నీటి కష్టాలు అప్పుడే చుక్కలు చూపిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో సహజంగా వేసవిలోఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ తాగునీటి సమస్య తీవ్రతరమవుతుంది. ప్రజలతోపాటు పశువులు, పక్షులు అన్నీ నీటి కోసం వేటాడక తప్పని పరిస్థితి ఈ ఏడాది భూగర్భజలాలు అడుగంటిపోయిన తీరు ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. గుంటూరు శివారు ప్రాంతమైన గోరంట్లలో ఇటీవల ఓ ఇంటి వద్ద బోరు వేసే ప్రయత్నంలో వెయ్యిఅడుగుల లోతులోనూ నీటి జాడ కానరాలేదు. పల్నాడులోని వెల్దుర్తి, బొల్లాపల్లి, మాచర్ల, మాచవరం మండలాల్లోనూ భూగర్భ జలాలు రెండువందల అడుగులలోతుకు చేరాయి. గురజాల, నరసరావుపేట, కొల్లిపర, దుగ్గిరాలలో 50 అడుగుల వరకు లోతులో నీరు ఉన్నట్టు ఆయా ప్రాంత ప్రజల సమాచారం. దాచేపల్లిలో 65 అడుగులు తెనాలిలో ఇరవై అడుగులు, వినుకొండలో 50 అడుగుల వద్ద నీరు ఉన్నట్టు తెలుస్తోంది. గ్రామాల్లోని బావులు అడుగంటడం, బోర్లలో నీరు రాకపొవడంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు వాడకం నీటి దగ్గర నుంచి తాగునీటి వరకు కొనుగోలు చేస్తున్నారు. బావులోపల నీరు అడుగంటడంతో పశువుల పాట్లు వర్ణనాతీతంగా మారాయి. చెరువులు, కాలువల్లో పూడిక తియ్యక పోవడం చెక్‌డ్యామ్‌లు, సేద్యపు కందకాల తవ్వకాలు అంతంతమాత్రం కావడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకిపోకుండా నదుల ద్వారా సముద్రంలోకి వృధాగా పోతోంది. జిలాల్లో ఏటా భూగర్భజలవనరుల శాఖ ఏపీ ప్రాంతాల్లో ఎంత లోతులో భూగర్భజలాలు ఉన్నాయో గుర్తిస్తుంది. సమగ్ర వివరాలతో నివేదికను ప్రభుత్వానికి పంపుతుంది. అయితే ఇష్టారాజ్యంగా మైనింగ్ కార్యకలాపాలతో నీటిని స్వీకరించే బెడ్‌లు తొలగిపోవడం ఆందోళన కలిగిస్తున్నట్టు సమాచారం.

పెదకూరపాడుత మండలంలోని 20 గ్రామపంచాయితీల్లో కాలనీల వారిగా చూస్తే ఊరు యొత్తంమీద 4,5 బోర్లు పంపులే పనిచేస్తున్నాయి.వేసవి దాహంగ్రామ ప్రజలను పీడిస్తుంది. వేసవి దాహంతోప్రజలు విలవిలలాడుతుంటే మరొవైపు ఉన్న బోర్లు అడుగంటి పోయి, మరమ్మతులకు గురై ప్రజల దాహంతీర్చాలేకపోతున్నాయి. పెదకూరపాడులోని ఎస్సీ కాలనీ ఆనంద పేటలో కమ్యునిటీ హాల్ వద్ద 5 నెలలుగా బోర్లు

- మిగతా 2 లో




బస్టాండు సమీపంలోని రాష్ట్ర అగ్నిమాపక దళ కార్యాలయం, (ఇన్‌సెట్‌లో) రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ జనరల్ కె.సత్యనారాయణ


# ప్రాణరక్షణే మా బాధ్యత

**రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ జనరల్ కె.సత్యనారాయణ**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఎండకాలం అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎక్కడ ప్రమాదం జరిగినా నిముషాల్లో అక్కడకు చేరుకొని ప్రజల ఆస్తులు, ప్రాణాలను రక్షించడంలో అగ్నిమాపకదళం కీలకంగా వ్యవహరిస్తుంది. చాలా సందర్భాల్లో సభ్యులు ప్రాణాలకు తెగించి బాధితులను రక్షిస్తుంటారు. ఈ మధ్యకాలంలో కృష్ణానదిలో జరిగిన పడవ మునకలో కూడా వీరు చేసిన సేవలు గుర్తుంచుకోదగినవి. విజయవాడలోని బస్టాండు సమీపంలో రాష్ట్ర అగ్నిమాపక దళ కార్యాలయం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ జనరల్ కె.సత్యనారాయణ రాజధాని వార్తలకు దళసభ్యుల విధివిధానాలు, కార్యక్రమాలను వెల్లడించారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 14 నుంచి 21 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన కలిగిస్తామన్నారు. అకస్మాత్తుగా

- మిగతా 2 లో

# అమరావతిలో -అట్టహాసంగా ఆనందనగరాల సదస్సు




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** మంగళగిరి సమీపంలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజులపాటు నిర్వహించిన ఆనంద నగరాల సదస్సు గురువారం ముగిసింది. మేదోమథనాల్లో వచ్చిన సలహాలు, సూచనల్ని క్రోడీకరించి సిద్ధం చేసిన అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. డిక్లరేషన్‌లో సిఫార్సు చేసిన విధివిధానాలను అమరావతిలో అమలు చేసి, నగరాన్ని ఒక అత్యుత్తమ నమూనాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా రాజధాని వార్తలు ప్రచురించిన ప్రత్యేక సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

హ్యాపీసిటీస్ అమరావతి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, పక్కన కార్పొరేట్ రిలేషన్స్ సలహాదారు మూర్తి, రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్ →



# మళ్లీ నగదు కష్టాలు




- పెద్దనోట్ల సరఫరాను నిలిపివేసిన ఆర్బీఐ
- ఏటీఎంల వద్ద నో క్యాష్ బోర్డులు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో మళ్లీ నగదు కష్టాలు మొదలయ్యాయి. రాజధాని, విజయవాడ, గుంటూరు ప్రాంతాల ఏటీఎంలలో సరిపడా నగదు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏటీఎంలు తరచూ నోక్యాష్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన బ్యాంకులది ఇదే పరిస్థితి. ప్రతి బ్యాంకు పరిధిలోని అన్ని ఏటీఎంలలో ఎంత నగదు ఉంది? ఏవి పని చేస్తున్నాయి? నగదు ఎప్పుడు నిండుకోనుంది? వంటి వివరాలను బ్యాంకు డాష్‌బోర్డులో అధికారులకు తెలుస్తాయి. అయినప్పటికీ నగదు సర్దుబాటు చేయలేక పోతున్నారు. పెద్దనోట్ల రద్దు తర్వాత రూ. 2 వేలు, రూ. 500 నోట్లకు అనుగుణంగా మార్పుపేరిట చాలా ఏటీఎంలు ఇప్పటికే మూతపడ్డాయి. మొత్తంగా ఏటీఎంలలో నగదు లేదన్న బోర్డులతో స్వాగతం పలుకుతూ ఖాతాదారులను అయోమయానికి గురిచేస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలు పెరగడం, ప్రజలు తీసుకున్న నగదు తిరిగి బ్యాంకులకు రాకపోవడం కష్టాలను మరింత పెంచుతోంది. బ్యాంకుల్లో సైతం నగదు నిల్వలు సరిపడా లేవు. మరోవైపు 3 నెలలుగా ఆర్‌బీఐ నుంచి ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ. 2 వేలు, రూ. 500 నోట్ల సరఫరా నిలిచిపోయింది. బ్యాంకులు కోరితే కొత్త 10 నోట్లు, నాణేలు మాత్రమే ఇస్తోంది. రాష్ట్రంలోని 70 శాతం బ్యాంకుల శాఖలకు అడిగినంత నగదు సర్దుబాటు లేదు. గతంతో పోలిస్తే బ్యాంకుల్లో జమలు 50 శాతం తగ్గిపోయాయి. రూ. 2 వేల నోట్లు అసలే తిరిగి రావడం లేదు. పెద్ద మొత్తంలో నగదును ఎవరూ జమలు చేయడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నగదు కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఒక్కో బ్యాంకులో రోజూ గరిష్ఠంగా రూ. 10 వేలకు మించి ఇవ్వడం లేదు. రూ. 20వేలు కావాలంటే బ్యాంకు సిబ్బందిని బతిమాలాల్సిన పరిస్థితి. గ్రామాల్లో బ్యాంకుల శాఖలకు నగదును సర్దుబాటు చేసే అనుసంధాన బ్యాంకులూ చేతులెత్తేస్తున్నాయి. నగరాల్లోని పెద్ద బ్యాంకుల నుంచి తెచ్చుకోవాలంటూ సూచిస్తుండటంతో ఖాతాదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

**ప్రధాన నగదు సర్దుబాటు వ్యాపార సంస్థలుగా మద్యం దుకాణాలు, పెట్రోలు బంకులు నిలుస్తున్నాయి. అక్కడి నుంచి వచ్చిన సొమ్ములనే బ్యాంకులు ఖాతాదారులకు ఉపసంహరణల కింద చెల్లిస్తున్నాయి.**

# 16న ఏపీ బంద్..!

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** వామపక్ష పార్టీలు, ప్రత్యేక హోదా సాధన సమితి ఈనెల 16న ఏపీ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈమేరకు ప్రత్యేక హోదా సాధన సమితి నాయకుడు చలసాని శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ 16న బంద్‌కు పిలుపునిస్తున్నామని, అయితే అత్యవసర సేవలకు బంద్ నుంచి మినహాయింపు ఇస్తామన్నామన్నారు. 'బంద్‌లు చేయాలని కోరికలేదని అయితే ప్రజల కోసం రోడ్డెక్కుతున్నాం..' అని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా బంద్ కు పిలుపునిస్తున్నామని, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసేలా ప్రధాని మోడీ దీక్ష ఉందన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని వామపక్షాలు, హోదా సాధన సమితి పిలుపునిచ్చింది.




# రాజధాని భూ వ్యవహారాలపై సీబీఐ ఆరా

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాజధాని అమరావతిలోని భూ వ్యవహారాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు చెందిన కొందరు అధికారులు రహస్య విచారణ జరిపినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం తుళ్ళూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలలోని 29 గ్రామాలలో 33 వేల ఎకరాలను రైతుల నుంచి భూ సమీకరణ పథకం ద్వారా సేకరించింది. నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా తుళ్ళూరు ప్రాంతాన్ని ప్రకటించడానికి ముందు ప్రకటించిన తరువాత అధికార పార్టీకి చెందిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, మరికొందరు ప్రభుత్వ కుటుంబ సభ్యులు భారీగా భూ కొనుగోళు జరిపారు. రాజధాని ప్రకటనకు ముందు ఆ ప్రాంతంలో భూములు లక్షల్లో ఉండేవి. రాజధాని తుళ్ళూరు ప్రాంతాన్ని ప్రకటిస్తారని తెలుసుకున్న కొందరు అధికార పార్టీ నేతలు ముందుగానే తెలుసుకుని నేరుగా మరికొందరు బినామీల ద్వారా భారీగా భూములు కొనుగోలు చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ప్రాంతంలో రాజధాని కట్టిన తరువాత ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చి ఎకరం రూ.2 నుంచి 3 కోట్ల ధర పలికింది. రాజధాని ప్రకటన తరువాత కూడా అధికార పార్టీకి



చెందిన నేతలు భూములు కొనుగోలు చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే తెలుగుదేశం పార్టీ నేతలు కొనుగోలు చేసిన భూములు భూ సమీకరణ పథకంలో రాజధాని కోసం అప్పగించారు. ఆ తరువాత ఆ పథకం కింద కేటాయించిన ప్లాట్లు అధికార పార్టీ నేతలకు కేటాయించిన ప్లాట్లు రాజధానిలో నిర్మాణంలో ఉన్న ప్రధాన రోడ్ల పక్కనే కేటాయింపు జరిగింది. ఈ కేటాయింపు అంతా లాటరీ పద్ధతిలో జరిపినట్లు సీఆర్‌డీఏ అధికారులు అప్పట్లోనే ప్రకటించారు. అయితే అధికార పార్టీ నేతలు తమ పలుకుబడిన ఉపయోగించి రోడ్ల పక్కనే ప్లాట్లు కేటాయించేలా చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై గతంలోనే కేంద్రానికి ఫిర్యాదులు అందాయి. అయితే రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, కేంద్రంలో ఉన్న బీజేపీ మిత్రపక్షాలుగా కొనసాగడంతో రాజధాని భూము వ్యవహారంపై అందిన ఫిర్యాదులపై కేంద్రం పెద్దగా స్పందించలేదు. కొద్దిరోజుల క్రితం బీజేపీ, తెలుగుదేశం విడిపోయిన రెండు పార్టీల మధ్య వైరం పెరిగిపోయి ఇరు పార్టీల నేతలు పరస్పరం దెమ్మెత్తి పోసుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో రాజధాని భూముల వ్యవహారం గురించి తిరిగి కేంద్రానికి ఫిర్యాదులు అందినట్లు తెలుస్తుంది. దీంతో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు రెండు రోజుల క్రితం రహస్యంగా రాజధాని ప్రాంతంలో పర్యటించి తెలుగుదేశం పార్టీ నేతలకు ప్లాట్ల కేటాయింపులపై జరిపింది. సమగ్ర సమాచారాన్ని సేకరించడంతో పాటు ఆ ప్లాట్లను దృవీకరించుకుని వెళ్ళినట్లు సమాచారం. సీబీఐ అధికారులు రాజధానిలో పర్యటించారన్న విషయం లీక్ అవ్వడంతో భూములు కొనుగోలు చేసిన అధికార పార్టీ నేతలు కలవరం చెందుతున్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ నిర్మాణంలో అనేక అక్రమాలు జరిగాయని ప్రతిపక్ష పార్టీ నేతతో పాటు బీజేపీ నేతలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. అదే తరహాలో రాజధానిలో ప్లాట్ల కేటాయింపులో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులు విచారించి వెళ్ళినట్లు తెలుస్తుంది. త్వరలోనే రాజధాని భూముల వ్యవహారంపై కేంద్రం దర్యాప్తుకు ఆదేశిస్తుందని ప్రచారం ప్రారంభం అయ్యింది. మొత్తం మీద సీబీఐ అధికారులు వచ్చి వెళ్ళారన్న వార్త రాజధాని ప్రాంతంలో సంచలనం రేకెత్తిస్తుంది.

# రాజధాని వార్తలు

కలం

## ఫెస్ట్‌ల ప్రభుత్వం

నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సీఈవో (ఇదివరలో ఆయన ప్రకటించుకున్నదే) లా వ్యవహరిస్తూ వరుసగా వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సెమినార్లు, ఈవెంట్లు, ఫెస్ట్‌ల నిర్వహిస్తున్నారు. ఈమధ్యనే విశాఖలో 4 రోజులపాటు యాచింగ్ ఫెస్ట్ (పడవల పండుగ) నిర్వహించిన ప్రభుత్వం, ఆనంద నగరాల పేరుతో మంగళగిరిలో 3 రోజులపాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. దీంతో కోట్లాదిరూపాయలు ప్రజాధనం వృధా కావడమే తప్ప ఇంతవరకు లాభం ఆర్జించిందేమీ లేదని ఆర్థిక, రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సీనియర్ ఐఏఎస్‌లు, ఉద్యోగస్తులు కూడా ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేయడంపై గుర్రుగా ఉన్నారు. ఇవన్నీ ప్రచార ఆర్భాటాలకేనని సామాన్యుడు కూడా మండిపడుతున్నాడు. నాలుగేళ్లకాలంలో తాత్కాలిక సచివాలయం తప్ప నిర్మించిందేమీ లేదు, ఎండల్లోనూ, వర్షాల్లోనూ సందర్శకులు నానా అగచాట్లు పడుతున్నారు. ఇప్పటికీ రాజధాని మిగతా భవనాల నిర్మాణాల ఆకృతులు కూడా ఖరారు కాలేదని ప్రజల్లో అసహనం పెరుగుతున్న మాట వాస్తవం. ఏ రంగానికి సంబంధించిన కార్యక్రమంలో ఆయా రంగాలకు రాష్ట్రాన్ని హబ్‌గా మారుస్తామని సీఎం పేర్కొనడం హాస్యాస్పదంగా తయారైంది. రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్, నాలెడ్జి హబ్, టెక్నాలజీ హబ్, టూరిజం హబ్, ఐటీ హబ్, ఆటోమొబైల్ హబ్, హెల్త్ హబ్, క్రీడా హబ్, ఫార్మాహబ్, ఇండస్ట్రీయల్ హబ్‌లుగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దనున్నామంటూ బహిరంగ సభల్లో సైతం వాఖ్యానిస్తూ ప్రజలను ఆయోమయానికి గురి చేస్తున్నారు.

రాష్ట్రంలో భారీస్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, ఈవెంట్లు, ఫెస్ట్‌లతో వందల కోట్ల ప్రజాధనం వృధా అవుతోంది. నాలుగేళ్లుగా ఒక్క విశాఖలోనే రెండు సార్లు సీఐఐ పార్టనర్‌షిప్ సమిట్ (భాగస్వామ్య సదస్సు), అగ్రిటెక్ సమిట్, సముద్ర ఉత్పత్తుల ఎగ్జిబిషన్ సదస్సులు, విశాఖ ఉత్సవ్, వైజాగ్ రన్, హెలీ టూరిజం, బెలూన్ ఫెస్టివల్, యాచింగ్ ఫెస్టివల్‌లు వందల కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్వహించి, భాగస్వామ్య సదస్సుతో వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని, వేలమందికి ఉపాధి వస్తుందన్నది ప్రకటనలకే సరిపోయింది. అగ్రిటెక్ సదస్సుతో ఒక్క రైతుకు కూడా మేలు జరగలేదు, బిల్‌గేట్స్ కూడా ఆశించిన ప్రకటన లేదు. విభిన్న రంగాలకు చెందిన నిపుణులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చి నిర్వహించే సదస్సులు ప్రణాళికాయుతంగా నిర్వహిస్తే ఆయా సదస్సుల ఫలాలు ప్రజలకు అందుతాయి. లేకుంటే అవన్నీ దండగ మారి ఖర్చులుగా మిగిలిపోతాయి.

ఈ తరహా వేడుకలకు నిలయమైన విశాఖ నగరంలోనే జీవీఎంసీ, వుడా, టూరిజం శాఖలకు భారీగా ఖర్చు అవుతోంది. రాష్ట్రంలో ఎక్కడైనా ఇదే పరిస్థితి చవిచూల్సి వస్తోంది. వచ్చిన అతిధులకు వసతి, భోజన సదుపాయం, నగరం సుందరీకరణకు రహదారుల మరమ్మతులు, మొక్కలు నాటడం, రహదారులకు రంగులు వేయడం, విద్యుత్ దీపాలంకరణ తదితర అంశాల్లో భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అంతా చేస్తే ఈ వేడుకలు స్పందన కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది.

పాలకులు ఇకనైనా కళ్లు తెరచి ఈ తరహా అనవసర ఆర్భాటాలకు పోకుండా, ఆ నగదుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. నూతనంగా ఏర్పడిన రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులన్నాయని ముఖ్యమంత్రి ప్రకటిస్తూ, మరో వైపు కేంద్ర ప్రభుత్వ ఆదుకోవటం లేదంటూ ప్రజలకు చెప్తూ ఈ తరహా అనవసర ఖర్చులు చేయడం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే అవుతుంది.


# బ్రీడింగ్ సీజన్‌తో మత్స్యవేటకు విరామం

**విశాఖపట్నం :** సముద్రంలో చేపల వేట నిషేధం ఈ నెల 16 నుంచి జూన్ 15 అర్ధరాత్రి వరకు అమలులో ఉంటుంది. దీంతో విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 750బోట్లు జెట్టీకే పరిమితం కానున్నాయి. సంతానోత్పత్తి సీజన్ కావడంతో ప్రతి ఏటా వేసవిలో మత్స్యసంపద పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు నెలల పాటు వేటను నిషేదిస్తుంది. ఈనేపథ్యంలో బోటు ఆపరేటర్ల యూనియన్లు సమావేశం ఏర్పాటు చేసి అన్ని బోట్లు 15 నాటికే తీరానికి చేరుకోవాలని సూచించారు. గతంలో 45రోజులు మాత్రమే ఉన్న వేట నిషేదాన్ని ప్రస్తుతం రెండు నెలలు గడువు పెంచారు.



చేపల వేట నిలిచిపోనుండడంతో మత్స్యకారులకు ఇది గడ్డుకాలం. విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న మార్కెట్‌లకు చేపలు, రొయ్యలు తరలిస్తుంటారు. మరబోట్లలో 15నుంచి 20 మంది వరకు మత్స్యకారులు వేటకు వెలుతుంటారు. వాటిని తీసుకువచ్చి చేపల రకాన్ని బట్టి వేరుచేసి మార్కెట్‌కు తరలిస్తుంటారు. నిషేద సమయంలో మత్స్యకారులతో పాటు కలాసీలు, రిక్షా కార్మికులు, ఐస్ ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది తమ ఆదాయాన్ని కోల్పోతారు. మత్స్యకార మహిళలు బోటు నుంచి వచ్చిన చేపలను కొనుగోలు చేసి నగరంలోని మార్కెట్లలో కొందరు, వాడవాడల తిరిగి అమ్మి కొందరు కుంటుంబాన్ని పోషించుకుంటారు. వేట నిలిచిపోతుండడంతో ఫిషింగ్ హార్బర్ బోసుపోనుంది. ఈ 2 నెలలు పడవలకు మరమ్మతులు, వలల తయారి, తదితర పనులతో కాలక్షేపం చేసుకుంటారు. ఈ కాలంలో ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు బియ్యం, కొంత డబ్బు కూడా పంపిణీ చేస్తుంది.

కొంత కాలంగా మత్స్యసంపద ఆశించినస్దాయిలో లభించడంలేదు. మరబోట్లును సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు 15నుంచి 20 రోజులు పాటు గడుపుతారు. దాంతో వేటకు అవసరమైన డీజిల్, నిత్యవసర వస్తువులు తమ వెంట తీసుకువెళతారు. అయితే ఇటీవల పెట్టుబడి కూడా రావడంలేదని బోటు యజమానులు వాపోతున్నారు. నష్టాలు బారినపడుతున్న బోటు యాజమాన్యాలు 70శాతానికి పైగా బోట్లును తీరానికే పరిమితం చేస్తున్నారు. తప్రభుత్వం మత్స్యసంపదను కూడా వ్యవసాయ రంగంగా భావించి ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అందులో భాగంగా డీజిల్ సబ్సిడీ ఇస్తుంది. అయితే పెరిగిన ధరలకు అనుకూలంగా సబ్సిడీ అందడంలేదని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గతేడాదికి చెందిన పరిహారం ఇంకా అందలేదని వారు వాపోతున్నారు. ప్రభుత్వం అనుమతి పొందిన పడవలు 708 ఉన్నాయి. జాలర్లు 132 కిలోమీటర్ల పరిధిలో వేట సాగిస్తుంటారు. ఫిషింగ్ హార్బర్‌లో 11జెట్టీల్లో ఈబోట్లును లంగరువేస్తారు. వేట నిషేధ సమయంలో సముద్రంలోకి వెళితే బోట్లు సీజ్ చేస్తామని మత్స్యశాఖ హెచ్చరించింది.



ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల, విద్యార్థుకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

# ప్రాణరక్షణే మా బాధ్యత





(మొదటిపేజీ తరువాయి)

జరిగే అగ్ని, జల ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలను కాపాడటంలో సిబ్బంది ముందుంటారన్నారు. అనుక్షణం అప్రమత్తతతో వ్యవహరించి, ఆఘమేఘాలపై సంఘటనా స్థలానికి చేరుకొని సేవలు అందిస్తారని, రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలు అందించడానికి 7,600 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. దీంతోపాటు అత్యాధునిక పరికరాలు సమకూర్చుకున్నానని ఆయన వెల్లడించారు. 54 మీటర్ల ఎత్తువరకు వరకు వెళ్ళగలిగే సామర్థ్యం కలిగిన మూడు వాహనాలు ఉన్నాయని, 92 మీటర్ల సామర్థ్యం కలిగిన వాహనం త్వరలోనే రానుందన్నారు. మరో 55 మంది ఫైర్‌వాహనాల డ్రైవర్ల నియమకం త్వరలో జరుపుతున్నామని అన్నారు. ప్రతి సంస్థ భవన నిర్మాణం కోసం ఎన్.వో.సి తప్పకపొందాలని లేకుంటే శిక్షలు పడతాయని సత్యనారాయణ హెచ్చరించారు.

# పాతాళానికి భూగర్భజలం

(మొదటిపేజీ తరువాయి)

మరమ్మతులకు గురవడంతో సుమారు 75 కుటుంబాలునీటి కోసం అల్లాడుతున్నారు. దాహార్తి కోసం రాష్ట్ర ప్రభుత్వంప్రత్యేక ప్యాకేజీలు ఏర్పాటు చేసినప్పటికీ గ్రామాలకు వచ్చేసరికి కరిగిన మంచుగడ్డలా కరిగిపోతున్నాయి. 700 ఓట్లు ఉన్న ఎస్సీ కాలనీ 4 బోర్లతో దర్శనమిస్తోంది. 18 బజార్‌లు ఉన్నప్పటికి ఒకొక్క వీధిక ఒక బోరైనావేయిస్తే నీటి ఎద్దడికి కొంతైన తగ్గించగలుగ వచ్చని స్థానికులు కోరుతున్నారు. ఎస్సీల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ నీరు ఆనందపేటకు రావడం లేదని, సాయి బాబా టెంపుల్ మీదుగా ఊరిలోకి వెళ్తున్నాయని, ఆ నాటిప్రభుత్వం ఎస్సీల దాహార్తి కోసం రక్షిత నీటి పథకం ద్వారా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తే నేడు ఎస్సీల నోరు కొట్టి నీరును పక్కదారి పట్టిస్తోందని ఎస్సీ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణాజిల్లాలో నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని మునేరులు చుక్కనీరు లేక ఎడారులను తలపిస్తున్నాయి. అనేక గ్రామాల్లో బోర్లు, బావుల్లో నీటిశాతం తగ్గిపోవటంతో పాటు చెరువులు కూడా ఎండిపోయాయి. ఈ ఏడాది నెలల తరబడి వర్షాభావం నెలకొనటం వల్లే ఈ పరిస్థితులు దాపరించాయని అధికారులు చెబుతున్నారు. పశ్చిమ కృష్ణా ప్రాంతంలోని చెవిటికల్లు వద్ద కృష్ణానది, కంచికచర్ల వద్ద కీసర మునేరు, వీరులపాడు మండలంలో కట్టలేరు, వైరా ఏరులు, నందిగామ మండలంలోని మునేరులు చుక్కనీరు లేక ఎడారులను తలపిస్తున్నాయి. ఒకవైపు నీటి వినియోగం పెరగటం, మరోవైపు ఎండ తీవ్రత ప్రారంభం కావటంతో భూగర్భ జలాల మట్టం ఇంకా పడిపోనుంది. మే నెలల్లో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పశువులకు తాగేందుకు నీరులేక మండుటెండల్లో అలమటిస్తున్నాయి. అక్కడక్కడా పలు జీవాలు మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. మునేరులు ఇలా ఎడారుల్లా మారటం ఎన్నడూ చూడలేదని పలువురు పేర్కొంటున్నారు. ఏటా ఎండా కాలమంతా మునేరుల్లో ఏదో ఒకవైపు



నీటిపాయలు ప్రవహిస్తూ ఉండేవి అలాంటిది ఈ ఏడాది వేసవికి ముందే చుక్కనీరు లేక ఎడారులను తలపిస్తున్న మనేరులను చూడాలంటే భీతిల్లుతున్నారు. మునేరుల వద్ద ఏర్పాటు చేసిన పథకాల మోటర్లు పనిచేయక గ్రామాలకు మంచినీటి సరఫరా గగనంగా మారింది. గతంలో రెండు, మూడు రోజులకు ఒకసారి అయినా మంచినీరు సరఫరా అయ్యేవి. ప్రస్తుతం వారం, 10 రోజులకు కూడా పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారు. దీనికంతటికీ కారణం భూగర్భజలాలు తగ్గిపోవటమేనని చెబుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి యుద్ధప్రాతిపదికన సాగర్ కాలువల ద్వారా నీటిని సరఫరా చేసి చెరువులు, కుంటలు నింపాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. లేకుంటే పరిస్థితులు దారుణంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


**ప్రకాశం జిల్లాలో ఎదురుచూపు**

తాగునీటి అవసరాలకు సాగర్ నీరు విడుదలైనా ప్రకారం జిల్లాలోని పర్చూరు వాగుకు నేటికీ చేరలేదు. అధికారుల సమన్వయ లోపం ఎగువున నీటి చౌర్యం వల్ల వేసవి ఎద్దడి తప్పదని పర్చూరు వాగుపై ఆధారపడిన గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీటి కోసం వాగు వద్ద మోటార్లను ఇలా సిద్ధం చేసుకున్నారు.

# 21నుంచి తెదేపా చైతన్య యాత్రలు

- తేదేపా వ్యూహ కమిటీ సమావేశంలో నిర్ణయం
- మంత్రి అఖిలప్రియ, ఏవీ సుబ్బారెడ్డి ధోరణిపై ముఖ్యమంత్రి అసంతృప్తి

**రాజధాని ప్రతిధిని,అమరావతి :** విభజన చట్టంలోని అంశాలు, ప్రత్యేక హోదా సహా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా ఈ నెల 21న ప్రారంభించి 15 రోజుల పాటు అన్ని జిల్లాల్లో ప్రజా చైతన్యయాత్రలు నిర్వహించాలని తెదేపా నిర్ణయించింది. మొదట16 నుంచి నిర్వహించాలని అనుకున్నా20వరకు తెదేపా–దళితతేజం కార్యక్రమం ఉన్నందునదానికి ఇబ్బంది లేకుండా యాత్రల్ని 21కి వాయిదావేశారు. జిల్లా మంత్రులు, జిల్లా పార్టీ అధ్యక్షుల సారథ్యంలోని బృందం జిల్లా మొత్తం సైకిల్‌యాత్రలు నిర్వహిస్తుంది. ప్రతి రోజు ఉదయం యాత్ర మొదలవుతుంది. చీకటి పడే సమయానికి ఏ ఊరికి చేరితే... అక్కడ బృందం మొతం బసచేస్తుంది. మర్నాడు ఉదయం మళ్లీ యాత్ర ప్రారంభిస్తుంది. తొలి విడతలో 21 నుంచి 28 వరకు యాత్రలు జరుగుతాయి. తిరుపతిలో 30న బహిరంగ సభ నిర్వహిస్తున్నందున 29, 30 తేదీల్లో యాత్రలకు విరామమిస్తారు. మర్నాటి నుంటి మళ్లీ యాత్రలు మొదలవుతాయి. ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన తెదేపా వ్యూహ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. గుంటూరు జిల్లాలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఎదురుగా 20న నిర్వహించే దళితతేజం విజయోత్సవ సభను విజమవంతం చేయాలని చంద్రబాబు ఆదేశించారు.



చర్చకొచ్చిన అగ్రిగోల్డ్ వ్యవహారం : తెదేపా వ్యూహ కమిటీ సమావేశంలో అగ్రిగోల్డ్ వ్యవహారం చర్చింది. అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కోర్టు పరిధిలోని అంశాలను కూడా విపక్షాలు రాజకీయం చేయాలని చూస్తున్నాయని, వాటిని ప్రజలు క్షమించరని ఆయన పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు సి.కుటుంబరావుని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాజధాని ప్రాంతంతో వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటన గురించి సమావేశంలో ప్రస్తావరకు వచ్చింది. రాజధానికి తాను పూర్తి వ్యతిరేకమన్న రీతిలోనే జగన్ వ్యవహారశైలి ఉందని సమావేశంలో పాల్గొన్న మంత్రులు పేర్కొన్నారు. భాజపా నాయకుడు చేపట్టిన దీక్షలపైనా చర్చ జరిగింది.

కలసి పనిచేయండి..!: కర్నూలు జిల్లాకుచెందిన మంత్రి భూమా అఖిల ప్రియకు, నాయకుడు ఏవీ సుబ్బారెడ్డికి మధ్య ఉన్న విభేదాల పరిష్కారంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టారు. మొదట అఖిలప్రియ, ఆమె సోదరుడు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిలతో కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికాలువ శ్రీనివాసులు మాట్లాడారు. ఏవీ సుబ్బారెడ్డితోను విడిగా చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి వారు ముగ్గురిని కూర్చోబెట్టి మాట్లాడారు. విభేదాలు విడిచిపెట్టి కలసి పనిచేయాలని ఎన్ని సార్లు చెప్పినా వారు వినకపోవడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** నవ్యాంధ్ర రాజధాని ప్రాంతం రాయపూడిలోని పంచాయతీ కార్యాలయం వద్ద బి.ఆర్ అంబేద్కర్ 127 జయంతిని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి గాదె వెంకటప్పయ్య అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పద్మలత విచ్చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్ర పాటనికి గ్రామసర్పంచ్ రెంటపల్లి నాగమణెమ్మ పూలమలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది అంగన్‌వాడి టీచర్లు ఆశావర్క్‌ర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# ఐపీఎస్‌తోనే కలలు సాకారం

ఆమె







ఉద్యోగం అంటే విధుల నిర్వహణే కాదు. సామాజిక దృక్పథం కూడా ఉండాలని తెలియచెప్పిన మహిళా ఐపీఎస్ అధికారి రేమా రాజేశ్వరి. ఆమెది కేరళ రాష్ట్రం మున్నార్. ఆ హిల్ స్టేషన్ నుంచి తొలి మహిళా ఐపీఎస్ ఆమె. 2008లో ఉద్యోగంలో చేరారు. ఈ పదేళ్లలో ఆమె సాధించిన ఘనతలెన్నో. వాటన్నింటికీ కారణం చిన్నప్పుడు నానమ్మ చెప్పిన కథలే అంటుందామె. మున్నార్ హిల్‌స్టేషన్ కావడంతో ఎండాకాలం బ్రిటిష్ అధికారులంతా విడిదికి వచ్చేవారు. ఓ రకంగా చెప్పాలంటే అది సమ్మర్ కార్యనిర్వాహక కేంద్రంగా ఉండేది. బ్రిటిష్ అధికారులు రావడం, ఉద్యోగులు వంగి వంగి వినయంగా డ్యూటీ చేయడం, వారు ఇంగ్లిష్‌లో ఆదేశాలివ్వడం,వంటి దర్పాన్ని ప్రదర్శించే

దృశ్యాలను అక్కడి వాళ్లు దగ్గరగా చూసేవాళ్ల. పిల్లలకు వాటినే కథలుగా చెప్పేవాళ్లు. రేమాకి కూడా నానమ్మ ఆ కథలనే చెప్పేది. కథలతోపాటు పెద్దయ్యాక అలా సివిల్ సర్వెంట్ కావాలనే కోరికకు బీజం కూడా వేసింది. పేదవాళ్లకు మంచి చేయాలంటే సివిల్ సర్వెంట్ మాత్రమే చేయగలడు అని నమ్మింది. ఎస్పీగా ఆమె ఈ పదేళ్ల కాలంలో మహబూబ్‌నగర్, గద్వాల్ జిల్లాల ఎస్‌పి గా విధులు నిర్వర్తించింది. ఉద్యోగం అంటే విధులు మాత్రమే నిర్వహించడంకాదు..

**సామాజిక దురాచారాలు!**

రేమా తన ఉద్యోగాన్ని శాంతి భద్రతల నిర్వహణ, నేరాలను అదుపు చేయడానికి పరిమితం చేయలేదు. సామాజిక దురాచారాలను అరికట్టింది. నేరనిరోధానికి అదే సరైన మార్గమని నమ్మారు. ఇప్పటికి వెయ్యికి పైగా బాల్య వివాహాలను ఆపడంతోపాటు, బాలికలు,మహిళల అక్రమరవాణా, లైంగిక దాడులకు గురైన వారిని రక్షించారు. యాభై మంది జోగినులను ఆ వృత్తి నుంచి బయటకు తీసుకువచ్చి వృత్తినైపుణ్య ఇచ్చి కొత్త జీవితాలకు దారులు వేశారు రేమా రాజేశ్వరి.

**దత్తత గ్రామానికి !**

గ్రామదత్తత కార్యక్రమంలో మహబూబ్‌నగర్ అడ్డాకుల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను దత్తత తీసుకున్నారు. ఇది ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ బృందం చేపట్టిన కార్యక్రమం. అందులో భాగంగా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న స్కూలు భవనాలను పునరుద్ధరించి, రంగులు వేయించి, కొత్త గదులు కట్టించారామె. ప్రైవేట్ స్కూల్ భవనానికి తీసిపోని విధంగా మారిపోయిందా స్కూల్. టాయిలెట్స్ కట్టించి, నీటి సరఫరా, కరెంట్ వంటి సౌకర్యాలు కూడా వచ్చాయి. దీంతో ఆ పాఠశాలకు "స్వచ్ఛ పాఠశాల" అవార్డు కూడా వచ్చింది..

**తన పాపాయిని కూడా అదే స్కూల్‌లో!**

మధ్యతరగతి వారు కూడా అప్పులు చేసైనా ఇంటర్నేషనల్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తుంటే తన మూడేళ్ల పాపాయిని అదే స్కూల్‌లో చేర్పించి ఆశ్చర్యానికి గురిచేశారు. అడ్డాకుల గ్రామంలో గ్రావెల్ రోడ్లు, వాటర్ ట్యాంకు, పైప్‌లైన్‌లు వేయించారు. మొక్కలు నాటారు. ఇలా ఆ గ్రామంలో ప్రతి అవసరాన్ని నిశితంగా పరిశీలించి వాటిని పూర్తి చేశారు రేమా రాజేశ్వరి.

**చూసిన సమాజమే ప్రేరణ!**

సమాజం పట్ల ఇంతగా స్పందించడానికి కారణం తాను చూసిన మనుషులేనంటారు. ఏ పోరాటంలోనైనా బాధితులు మహిళలు, పిల్లలే. మహిళలను లైంగికంగా దోపిడీకి గురి చేయని సమాజం కనిపించలేదు. సైబర్ క్రైమ్‌లో చేసినప్పుడూ ఇవే ప్రధానమైన కేసులు. అందుకే నేరాలను అదుపు చేయడం అంటే నేరగాళ్లను అదుపు చేయడం కాదు, సమాజాన్ని బాగు చేయడం అనుకున్నాను. నా పరిధిలో చేయగలిగినంత చేస్తున్నాను అన్నారు. ఈతరం అధికారులకు మార్గదర్శి రేమా రాజేశ్వరి.

# పచ్చిమిర్చి రైతు విలవిల



- ధరల పతనంతో కుదేలు
- పొలంలో పంట వదిలేస్తున్న వైనం
- కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి

**అవనిగడ్డ :** మిర్చి రైతులు విలవిల్లాడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస ధర లేకపోవటంతో పంటను వదిలేసి యోచనలో ఉన్నారు. ధరలు పూర్తిగా పతనం కావటంతో ఇటీవల కృష్ణానదిలో పచ్చిమిర్చిని వదిలేసిన సంఘటనలు ఉన్నాయి. ప్రస్తుతం పంట దిగుబడులు బాగానే ఉన్నప్పటికీ కొనే నాథుడు లేక చెట్టునే పచ్చిమిర్చి కుళ్ళిపోయే పరిస్థితి నెలకొంది. కృష్ణానదీ పరివాహక ప్రాంతమైన మోపిదేవి మండలం కోసూరు వారిపాలెం, నాగాయతిప్ప, పోచిగానిలంక, మోపిదేవి లంక తదితర ప్రాంతాలలో సుమారు 300 ఎకరాలలో సన్న చిన్నకారు రైతులు ప్రైవేటు వ్యక్తులు,బ్యాంకు వద్ద రుణాలె పొంది మిర్చిసాగు చేపట్టారు. అనూహ్యంగా దిగుబడి రావటంతో అప్పులు తీరతాయని ఆశపడ్డ రైతులకు కన్నీరే మిగిలింది. ప్రస్తుతం కేజి పచ్చిమిర్చి ధర రూపాయి కూడా లేకపోవటంతో కోత ఖర్చులు కూడా రాక రైతులు కుమిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని రైతును ఆదు కోనేందుకు కంటి తుడుపు చర్యలు చేపట్టింది. శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ మార్కెటింగ్ శాఖ ద్వారా మిర్చి కొనుగోలుకు కృషి చేసి హైదరాబాద్, విజయవాడ గుడివాడ, మార్కెట్లకు దివిసీమ పచ్చిమిర్చిని తరిలించేందుకు ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా మిర్చి ధరలలో భారీ వ్యత్యాసం రావటంతో 70 కేజీల మిర్చి బస్తా రూ. 280 మార్కెట్‌లో ధర పలుకుతుండగా తమకు మిగిలేది ఏమీలేదని రైతులువాపోతున్నారు. పంట కోసిన కూలీలకు, సంచులుకు, రవాణాకు రూ. 150,30,20 చొప్పున రూ. 200 ఖర్చు అవుతుండగా కమీషన్‌లు పోను రైతు చేతికి రూ. 50 మాత్రమే వస్తున్నాయి. కష్టం మాత్రమే మిగిలే మిర్చి రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్: 9440662699

## ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 9440662699

# గౌతమ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత



**రాజధాని ప్రతినిధి, విజయవాడ:** పూనూరు గౌతమ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను వైసీపీ ఎత్తివేసింది. విజయవాడ నగరానికి చెందిన వంగవీటి రాధా, రంగాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో గౌతమ్‌రెడ్డిని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల సస్పెండ్ చేశారు. అయితే... ఆ సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. కాగా... ప్రస్తుతం విజయవాడ నగరంలో జగన్ పాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఆయన పాదయాత్ర సిటీలోకి ప్రవేశించిన వెంటనే ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయడం గమనార్హం. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్ని వర్గాలను కలుపుకుపోయే దానిలో భాగంగానే గౌతమ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేశారని తెలుస్తోంది.

# అంబేద్కర్‌కు చంద్రబాబు ఘన నివాళి



**రాజధాని ప్రతినిధి,గుంటూరు:** అంబేద్కర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళు లర్పించారు. గుంటూరు జిల్లా ఐనవోలులో నిర్మించబోతున్న అంబేద్కర్ స్మృతివనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

## కాలమ్

### ప్రాచీన భారతంలో

# మజ్జిగ వాడకం

ఒకనాడు ప్రతి ఊరిలో ప్రతి ఇంటిలో లెక్కకు మించి ఆవులు, గేదెలు, పాలిచ్చే పశువులు ఎన్ని ఉన్నా ఎవరూ పెరుగు వాడేవారు కాదు. ప్రతి దినమూ ఉదయాన్నే ఆ పెరుగును చిలికి పూర్తిగా వెన్న తీసి తగినన్ని మంచి నీరు కలిపి పలుచని తియ్యని మజ్జిగ రూపొందించుకుని ఆహారంలో ఉపయోగించేవారు. ఇది మన అందరికీ తెలిసిన విషయమే. మజ్జిగను త్రాగడంలో ఉన్న అంతర్యము ఏమిటో మనం ఇప్పుడు తెలుసుకుందాం..

పెరుగును చిలికి వెన్న తీసి మజ్జిగను రూపొందించడానికి కొంత సమయం వెచ్చించాలి. కాబట్టి ఆ విధంగా సమయం వృధా చేయకుండా అన్నంలో పెరుగును కలుపుకొని తినడమే గొప్ప నాగరికత అని ఈనాడు అంతా మురిసి పోతున్నారు. అయితే పెరుగు ఆయుక్షీణం. ముఖ్యంగా రాత్రి సమయంలో ఏ మాత్రమూ వాడకూడదు అలా వాడితే ఉదరంలో వాయువు ఎక్కువ అయ్యి అనేక వాత రోగాలు వస్తాయని ఆయుర్వేద మహర్షులు తేల్చి చెబుతున్నారు. కష్టపడి పనిచేసే స్వభావం కోల్పోతూ బద్ధకస్తులుగా మారుతున్న నేటి గృహిణులు మజ్జిగను రూపొందించి వాడడం కన్నా పెరుగును వాడటానికే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**మజ్జిగలో రకాలు**

- **మథితము :** పేరుకొన్న పాలల్లో నీరు కలపకుండా చిలికి తయారు చేసిన మజ్జిగను మథిత మజ్జిగ అంటారు. ఇది చిక్కగా జిడ్డుగా ఉంటుంది. ఈ మజ్జిగను ఆహారంలో వాడుతూ ఉంటే నీరసం, ఉదర రోగాలు పైత్యము వల్ల కలిగిన వాతము నాలుకకు రుచి తెలియక పోవడం, మూత్రము ఆగిపోవడం, నీళ్ళ విరోచనాలు మొదలైనవి హరించి పోయి శరీరానికి మంచి బలం కలుగుతుంది. ఈ రకమైన మజ్జిగను మన రెండు రాష్ట్రాల ప్రజలు గ్రీష్మ, శరత్, హేమంత,శిశిర రుతువులలో సేవించి ఆరోగ్యం పొందవచ్చు.
- **మిళితము** : పెరుగులో ఒక వంతు నీళ్లు మూడు వంతులు పోసి చిలికి తయారు చేసిన మజ్జిగను మిళిత మజ్జిగ అంటారు. ఇది శరీరం లో పైత్యాన్ని అరుచిని, అతిసార విరోచనాన్ని రక్తంలో చేరిన వాతాన్ని ఇంకా అనేక రోగాలను పోగొడుతుంది. ఈ మజ్జిగ అన్ని కాలాలలో తీసుకోవచ్చు శ్రేష్టమైనది.
- **గోళము :** ఒక వంతు పెరుగుకు ఒకటిన్నర వంతు నీళ్లు కలిపి తయారు చేసినది. ఈ విధమైన మజ్జిగ వాడుతుంటే శరీరానికి మంచి కాంతి వస్తుంది. కంటికి మంచి మేలు చేస్తుంది. ఉదరములో మందాగ్ని విష దోషాలు మేహము ప్రేమేహము, కఫ రోగము అమ్ల రోగమును పోగొడుతుంది. ఈ రకమైన మజ్జిగ గ్రీష్మ, వర్షం రుతువుల యందు తీసుకోవాలి.
- **షాడభము** : ఒక వంతు పెరుగుకు 5 వంతుల నీళ్ళు కలిపి తయారు చేసింది. ఇది శ్లేష్మ రోగాలను, గుల్మరోగాలను, రక్త మూల వ్యాధిని పోగొడుతుంది. తేలికగా ఉండి ఉదరములో జఠరాగ్నిని పెంచి శరీరానికి కాంతి ఇస్తుంది.
- **కాలశేయము :** అను మజ్జిగ ఒక వంతు పెరుగు రెండు వంతుల నీళ్ళు కలిపి తయారు చేసింది. ఈ మజ్జిగతో బంక విరోచనాలు, విషములను, ఉబ్బులను, మంటను, వాతమును, మూల వ్యాధిని పోగొట్టి శరీరం త్వరగా ముడతలు పడకుండా కాపాడుతుంది. ఇప్పటికే పడిన ముడతలను కూడా తీసి వేస్తుంది.

## న్యాయమూర్తి ఇంట్లో అనిశా సోదాలు

**బెయిల్ ఇచ్చేందుకు రూ. 7.5 లక్షలు తీసుకున్నారని ఆరోపణలు**

**హైదరాబాద్ :** మత్తుమందు ముఠాలోని ఓ విద్యార్థికి బెయిలు ఇచ్చేందుకు రూ. 7.5 లక్షలు తీసుకున్నారని హైదరాబాద్ ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ జడ్జి రాధాకృష్ణమూర్తిపై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు రావడంతో చర్యలు తీసుకోవాలని అవినీతి నిరోధకశాఖ (అనిశా) అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జడ్జి రాధాకృష్ణమూర్తిపై కేసు పెట్టిన అనిశా అధికారులు సికింద్రాబాద్‌లోని మారేడుపల్లిలోని రాధాకృష్ణమూర్తి ఇంట్లో సోదాలు మొదలు పెట్టారు. కూడా ఇవి కొనసాగే అవకాశం ఉంది. గాంధీ నగర్‌లో ఇటీవల పట్టుబడ్డ నైజీరియా మత్తు మందుల ముఠాలోని విద్యార్థికి బెయిల్ మంజూరు చేసేందుకు రూ.11 లక్షలు డిమాండ్ చేసి. రూ 7.5 లక్షలు లంచం తీసుకున్నారన్న ఆరోపణలతో ఫిర్యాదు రావడంతో చర్యలకు హైకోర్టు ఆదేశించింది. ఇటీవల జగిత్యాల మొదటి అదనపు జుడీషియల్ మెజిస్ట్రేట్ మధు, లేబర్ కోర్టు న్యాయాధికారి గాంధీలపై కూడా కేసు నమోదు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే వీరిద్దరి ఇళ్లపై సోదాలు నిర్వహించిన అనిశా అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు చేసి రిమాండుకు పంపారు.

# పాత్రికేయుల కోసం 4 రకాల ఇళ్లు

**మంత్రి కాలవ శ్రీనివాసులు వెల్లడి**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** పాత్రికేయులకు ప్రభుత్వం నిర్మించనున్న గృహాలు నాలుగు రకాలుగా ఉంటాయని సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. 365,430,720చ. అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలుంటాయని వివరించారు. సచివాలయంలో గృహాల నమూనా, విధివిధానాలపై జర్నలిస్టు సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. 720 చ. అడుగులకు మించి విస్తీర్ణం పెరిగినా నిర్మాణానికి అభ్యంతరం లేదని రాయితీలో ఎలాంటి మార్పు ఉండబోదని వివరించారు. 2017 జనవరి 31 నాటికి అక్రిడేషన్ ఉన్నవారందరూ ఈ పథకం కిందకు వస్తారని తెలిపారు. సమావేశంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు కృష్ణానంద్ పాల్గొన్నారు.

**జూన్ నాటికి 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలి**


రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే జూన్ నాటికి 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణంలో వచ్చే రెండు నెలలు ఎంతో కీలకమన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమయ్యేలోగా పెద్ద ఎత్తున నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. గృహనిర్మాణ బకాయిలు చెల్లించేలా చర్యలు చేపడతామన్నారు.

| చదరపు అడుగుల | యూనిట్ ధర | కేంద్ర, రాష్ట్రాల వాటా |
| --- | --- | --- |
| 365 చ. అడుగులకు | రూ. 6.65 లక్షలు | రూ.4.50 లక్షలు |
| 430 చ.అడుగులకు | రూ. 7.65 లక్షలు | రూ.4.50 లక్షలు |
| 720 చ. అడుగులకు | రూ. 11.65 లక్షలు | రూ. 4.50 లక్షలు |

నిర్మాణానికయ్యే వ్యయంలో కేంద్ర, రాష్ట్రాల వాటా మిగిలిన ఖర్చును లబ్ధిదారు భరించాలి.

# అత్యంత ధనిక పార్టీ బీజేపీ

- సీపీఐకి అత్యల్పంగా రూ.2.07 కోట్ల ఆదాయం
- కాంగ్రెస్‌కు రూ.225.36 కోట్లు, బీఎస్పీకి రూ.173.58 కోట్లు, సీపీఎంకు రూ.100.25 కోట్లు
- 2016-17 ఏడీఆర్ నివేదిక విడుదల




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** దేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అత్యంత ధనిక పార్టీగా రికార్డు సృష్టించింది. కేంద్రంలోని ఎన్‌డీఏ కూటమిలో కీలకమైన బీజేపీకి గతేడాది గరిష్టంగా రూ.1,034,27 కోట్ల ఆదాయం సమకూరింది. అలాగే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి రూ.225.36 కోట్ల ఆదాయం లభించగా, అత్యల్పంగా సీపీకి రూ.2.07 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం ఏడు రాజకీయ పార్టీలకు లభించిన ఆదాయంలో సీపీఐది 0.13 శాతమే. దేశంలోని ఏడు ప్రధాన జాతీయ రాజకీయ పార్టీల 2016-17 సంవత్సర ఆదాయ, వ్యయాల నివేదికను ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్) విడుదల చేసింది. అన్ని రాజకీయ పార్టీలు తమ ఆడిట్ నివేదిక సమర్పణకు అక్టోబర్ 30 తుది గడువుకాగా, బీజేపీ, కాంగ్రెస్, ఎన్‌సీపీ ఆలస్యంగా నివేదికను సమర్పించాయి. ఆయా పార్టీలు అందించిన నివేదిక ప్రకారం ఏడీఆర్ 2016-17 సంవత్సరానికి పార్టీల ఆదాయ, వ్యయాల నివేదికను వెల్లడించింది. ఏడు ప్రధాన జాతీయ రాజకీయ పార్టీలకు మొత్తం రూ.1,559.17 కోట్ల ఆదాయ ఆదాయం లభించగా, రూ.1,228.26 కోట్లు ఖర్చయినట్లు ఏడీఆర్ పేర్కొంది. బీజేపీకి మొత్తం రూ.1,034.27 కోట్ల ఆదాయం లభించగా, రూ.710.05 కోట్లను ఖర్చు చేయగా, కాంగ్రెస్ పార్టీకి రూ.225.36 కోట్ల ఆదాయం లభించగా, రూ.321.66 కోట్లను ఖర్చు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఆదాయానికి మించి ఖర్చు చేసినట్లు ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. బీజేపీ ఆదాయం 2015-16 సంవత్సరం కంటే రూ.463.41 కోట్లు (81.18) శాతం పెరగగా, కాంగ్రెస్ పార్టీకి రూ.36.20 కోట్ల (14 శాతం) ఆదాయం తగ్గింది. అలాగే బీఎస్పీకి రూ.126.36 కోట్లు, ఎన్సీపీకి రూ.8.09 కోట్లు ఆదాయం పెరిగితే, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.28.18 కోట్ల, సీపీఎంకు రూ.7.72కోట్ల ఆదాయం తగ్గింది. బీజేపీ మొత్తం ఆదాయంలో రూ.997.22 కోట్ల స్వచ్ఛంద విరాళాల ద్వారానే సమకూరినట్లు ఆడిట్ నివేదికను సమర్పించటం గమనార్హం. రూ.31.18 కోట్లు బ్యాంకు వడ్డీల ద్వారా, రూ.4.29 కోట్లు ఇతర మార్గాలలో ఆదాయం వచ్చినట్లుగా చూపించిది. కాంగ్రెస్ పార్టీ కూపన్ల విడుదల ద్వారా రూ.50.52 కోట్లు, ఎఫ్‌డీ, సేవింగ్స్ ఖాతాలపై వడ్డీ ద్వారా రూ.43.20 కోట్లు, ఇతర మార్గాల ద్వారా రూ.15.79 కోట్ల ఆదాయం లభించింది. ఇదిలావుండగా, మొత్తం ఆదాయంలో బీజేపీ సాధారణ ఎన్నికలు, పార్టీ ప్రచారానికి రూ.606.64 కోట్లను ఖర్చు చేయగా, కాంగ్రెస్ పార్టీ రూ.149.65 కోట్లను ఖర్చు పెట్టింది.

# ప్రజా వంచన ..

**పార్లమెంటు వాయిదాల కారణంగా 250 గంటలు ప్రజలు నష్టపోయారు. సభకు నిమిషానికి రూ. 2.50లక్షలు ఖర్చుపెడుతున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి విజయ్ గోయెల్ స్వయంగా తెలిపారు. అంటే గంటకు కోటీ యాభైవేలు, 250 గంటలకు రూ. 375 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగింది. సమస్యలను ఎగువసభలో చర్చించాలని ప్రజాప్రతినిధులకు భత్యాలు, ఖర్చులు, భోజనం , విమాన ప్రయాణ చార్జీలు ఇచ్చిపంపితే వీరంతా పార్లమెంటును గజిబిజి చేసి, ప్రజాసమస్యలపై ఒక్కపదం కూడా మాట్లాడకపోవడం ప్రజలను ఆవేదనకు గురిచేస్తోంది.**



పార్లమెంటును సజావుగా నిర్వహించకుండా బీజేపీ ప్రభుత్వం ప్రజావంచనకు పాల్పడం ఒక తప్పయితే, ప్రతిపక్షాలు పార్లమెంటు చర్చలను అడ్డుకున్నాయని ఏప్రిల్ 12న ప్రధాని మోడీ, బీజేపీ వర్గాలు నిరశన దీక్షలు చేపట్టడం మరొక తప్పు. ఎన్నికలు, పార్లమెంటరీ నిర్వహణ ప్రజాస్వామ్యానికి పునాదిగా చెప్పుకోవచ్చు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించి, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలిగించాలి. ప్రజాస్వామ్యానికి నిర్వహించే పార్లమెంటరీ విధానాన్ని సమగ్రంగా నిర్వహించి ప్రజారంజకంగా పాలన సాగించడానికి వినియోగించుకోవాలి. స్వాతంత్ర్యం సాధించిన మొదటి రెండు దశకాల్లో పార్లమెంటును ఏడాదికి 120రోజులు నిర్వహించేవారు. యూపీఏ ప్రభుత్వం దాన్ని 70 రోజులకు తీసుకొచ్చింది. ఎన్‌డీఏ ప్రభుత్వం గతేడాది కేవలం 48 రోజుల మాత్రమే నిర్వహించింది. ఏతావాతా దీన్నిబట్టి తెలిసేదేమంటే ప్రధాని మోడీకి ప్రజల సమస్యల పట్ల ఏమాత్రం ఆసక్తి లేదని. పార్లమెంటు అనేక అవరోధాలను అధిగమిస్తూ వచ్చింది. దానిలో మొదటిది ఫ్యూడల్ భావాలు. అయితే ప్రస్తుతం ఇవే భావాలు పెచ్చుపెరిగి, ప్రజలపాలిటి శాపంగా మారుతున్నాయి. అనేక కమిటీలు పార్లమెంటును 120 రోజుల సమర్ధవంతంగా నిర్వహించాలని సూచిస్తున్నా.. పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.



రాజకీయాలు, వ్యక్తిగత ప్రయోజనాలు, నియంతృత్యపోకడలు, ఫ్యూడల్ భావాలకు రాజకీయ పార్టీలు తిలోదకాలు ఇవ్వాలి. అయితే రాను రాను అధికారంలోకి వచ్చినపార్టీలు నియంతృత్వ ధోరణితో ప్రజా సమస్యలను పక్కన పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయి. ఇందుకు ఉదాహరణే ఈ ఏడాది జరిగిన బడ్జెట్‌సమావేశాలు. జనవరి 29న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగంతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత వాయిదా పడి, రెండో దఫాగా మార్చి 4 నుంచి ఏప్రిల్ 6 వరకు మొత్తం 22రోజులపాటు కొనసాగాయి. ప్రతిరోజు వాయిదాలు పర్వాలు మినహా సాధించింది ఏమీలేదు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు, ఉత్తరాది పాలనకు పొసగడంలేదు. నిధుల మళ్లింపులో కూడా 2011నాటి జనాభా ప్రాతిపధికన నిధులు కేటాయిస్తూ, ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రం దోచి పెడుతుందని దక్షిణాదిరాష్ట్రాల ఆర్థిక మంత్రులు నిరసన గళం వినిపిస్తున్నారు. దీనిపై సమావేశం నిర్వహిస్తే, పార్లమెంటులో చర్చను అడ్డుకున్నాయన్న తెలంగాణాలోని టీఆర్ఎస్, తమిళనాడులోని ఏఐఏడీఎంకే హాజరు కాకపోవడం దేనిని సూచిస్తోంది...

రాష్ట్రాల సమస్యలను పరిష్కరించడంలో కూడా రాజకీయాలకు, తమ అస్థిత్వానికి బీజేపీ ప్రాధాన్యత ఇస్తుందితప్ప ప్రజాసమస్యలపై స్పందించే నైజం ఏకోశానా లేకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్‌కు 2014లో ప్రధాని మోడీ ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకోకుండా అబద్దాల కోరుగా ప్రజల నిరసనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో చట్టబద్దంగా అమలు చేయాల్సిన ప్రత్యేక హోదాకోసం రాష్ట్రానికి చెందిన అధికార, విపక్ష సభ్యులు వేర్వేరుగా పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం పెట్టారు. రాజ్యాంగం ప్రకారం 50 మంది మద్దతు ఉంటే దానిపై చర్చించాలి. అయితే దేశవ్యాప్తంగా ఈ బిల్లుకు 13 పార్టీలు మద్దతు ఇచ్చినప్పటికీ దానిపై చర్చించకుండా ప్రతిరోజు వాయిదాలతో నెట్టుకొచ్చి, ఆనక సమావేశాలు నిరుపయోగంగా మారినందుకు నిరసనగా ఏప్రిల్ 12న అధికార పార్టీ నిరశన చేపట్టడం మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కడం లానే ఉంది. సభను సక్రమంగా నిర్వహించడం అధికార పక్షం బాధ్యత. దానికి అనుగుణంగా అన్ని అధికారాలను స్పీకరు కలిగి ఉండి, పార్లమెంటును సరిగ్గా నిర్వహించలేకపోయారన్న ప్రజలు అపవాదును తప్పించుకోవడానికి నిరశన కార్యక్రమ డ్రామాకు



తెరతీసింది. దీనికి ప్రజలు, వామపక్ష, విపక్షాలన్నీ దేశవ్యాప్తంగా తమ నిరసన తెలుపుతున్నాయి. వాస్తవానికి ఇది ప్రజా వంచన తప్ప మరేమీ కాదు. ఒక్కసారి మాయచేయవచ్చు మహా అయితే రెండుసార్లు ప్రజలను మోసం చేయవచ్చు.అయితే ఎల్లకాలం ప్రజలు మోసబోరని పాలకులు గుర్తించాలి. పార్లమెంటును సక్రమంగా,సమగ్రంగా నిర్వహించకపోవడాన్ని ప్రజలు క్షమించరని పాలక పక్షం గుర్తిస్తే మంచిది.

తెలుగు ఎంపీలు కూడా పార్లమెంటు సమావేశాలు మొదలు పెట్టగానే అవిశ్వాస బిల్లు ప్రవేశపెడితే బాగుండేది. అయితే ఈనెల 17న ప్రవేశపెట్టడం, అప్పటికే బడ్జెట్ తీర్మానం అమోదం చెందడంతో అధికారపార్టీకి వెలుసుబాటు ఇచ్చినట్లయింది. అదే మొదటి రోజే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఉంటే దానిపై చర్చజరిగిన తర్వాతే బడ్జెట్ తీర్మానం జరపాల్సి వచ్చేది. అధికార ఎన్‌డీఏ ప్రభుత్వం టీఆర్ఎస్, తమిళనాడులోని ఏఐఏడీఎంకే పార్టీలు సభాకార్యక్రమాలను అడ్డుకున్నాయని ఆరోపించడం బూటకమే.. వారిని మార్షల్స్ సాయంతో బయటికి పంపి సభను విజయవంతంగా నడపవచ్చు. 50 మంది సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చారని సభను వాయిదాల పర్వంతో ముగించడం బీజేపీ చేతకానితనానికి నిదర్శనం. ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఒకరోజు నిరశన చేపట్టడం ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడమే..

పార్లమెంటు వాయిదాల కారణంగా 250 గంటలు ప్రజలు నష్టపోయారు. సభకు నిమిషానికి రూ. 2.50లక్షలు ఖర్చుపెడుతున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి విజయ్ గోయెల్ స్వయంగా తెలిపారు. అంటే గంటకు కోటీ యాభైవేలు, 250 గంటలకు రూ. 375 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగింది. మా సమస్యలను ఎగువసభలో చర్చించాలని ప్రజలు భత్యాలు, ఖర్చులు, భోజనం, విమాన ప్రయాణ చార్జీలు ఇచ్చిపంపితే వీరంతా పార్లమెంటును గజిబిజి చేసి, ప్రజాసమస్యలపై ఒక్కపదం కూడా మాట్లాడకపోవడం ప్రజలను ఆవేదనకు గురిచేస్తోంది.

వాస్తవానికి సంపూర్ణ మెజారిటీ ఉన్నా బీజేపీ అవిశ్వాస తీర్మానంపై చర్చించకపోవడానికి కారణం రోజురోజుకు దానిపై పెరుగుతున్న వ్యతిరేకతే.. సీనియర్ నాయకుడు మోడీకి రాజకీయ భిక్షపెట్టిన అద్వానీ ఒక కార్యక్రమంలో చేతులు జోడించినా రెండుసార్లు పట్టించుకోకుండా ఆయనను అవమానించడంతో మోడీపై పార్టీలోనే వ్యతిరేకత పెరిగింది. చర్చసమయంలో అదికూడా బయటపడుతుందన్న కారణం కూడా ఒకటి. అవిశ్వాసంపై చర్చజరిగితే ప్రతిపక్షాలు సంధించే ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. రాఫెల్ యుద్ధ విమానకొనుగోలులో కుంభకోణం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుకార్చడం,2జీ కుంభకోణంపై సమాధానాలు చెప్పుకోలేకే కుట్రతో ఏఐఏడీఎంకే సభ్యులతో యాగీ చేయించి, సమర్ధవంతంగా వాయిదాలు వేయించి బ్రతుకుజీవుడా అని బయటపడింది. ఇది ముమ్మాటికీ ప్రజా ద్రోహమే.. ప్రత్యేక హోదాపేరుతో ఆంధ్రప్రదేశ్‌ను, అవిశ్వాస తీర్మానాన్ని పార్లమెంటులో నిర్వహించకుండా దేశప్రజలను బీజేపీ మోసం చేసింది. మోడీ కళంకితుడిగా ప్రజల ముందు ఉన్నారు.

– ఖాన్

## 24 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- మొదటిసారిగా రెసిడెన్షియల్ వసతి
- ఏసీల సౌకర్యం, ఫ్లడ్‌లైట్ల వెలుగులో శిక్షణ....

**రాజధాని వార్తలు, విజయవాడ :** ఈ నెల 24 మే 23 వరకు ప్రతి జిల్లాలో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికారి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర ఎన్. బంగార్రాజు తెలిపారు. శాప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 14 సంవత్సరాలోపు బాలబాలికలకు ఎంపిక చేసి పలు క్రీడాంశాల్లో శిక్షణనిస్తామన్నారు. రాష్ట్రంలో మొత్తం 650 శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేయనున్నామని తెలిపారు. ఈ శిబిరాలకు శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా క్రీడల్లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. జిల్లా స్థాయిలో సీఈఓ, జిల్లా ప్రధాన శిక్షకుల పర్యవేక్షణలో ఉదయం సాయంకాలం వేళల్లో శిక్షణ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలు శాప్ వెబ్‌సైట్ apsports.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు.

# ఉత్తమ తెలుగు చిత్రం ఘాజీ





**న్యూఢిల్లీ :** జాతీయ సినిమా అవార్డులను శుక్రవారం దేశ రాజధానిలో ప్రకటించారు. భారతీయ సినిమాకు విశేష సేవలందించినం దుకుగాను ప్రముఖ నటులు శ్రీదేవి, వినోద్ ఖన్నాలకు మరణాంతరం గౌరవిస్తూ ఉత్తమ నటి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులను ప్రకటించింది. 2017లో విడుదలైన తెలుగు తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో వచ్చిన అద్భుతమైన చిత్రాలను పరిగణనలోకి తీసుకుని అవార్డు విజేతలను ప్రకటించారు. బాలీవుడ్ దర్శకుడు శేఖర్ కపూర్ ఈ అవార్డులను ప్రకటించారు. ఫీచర్ ఫిల్మ్ జ్యూరీకు నేతృత్వం వహిస్తున్న శేఖర్ కపూర్ ఉత్తమ నటిగా శ్రీదేవి పేరును ప్రకటిస్తూ, ఆమె అత్యంత అర్హతమైన అభ్యర్థి అని తెలిపారు. తమిళం, తెలుగు, హిందీ, వంటి భాషలలో 50 ఏళ్లుగా 300 చిత్రాలలో నటించిన శ్రీదేవిని 'మామ్' చిత్రానికిగాను ఉత్తమ నటిగా ఎంపిక చేశారు. 'మామ్' లో అత్యాచారం ప్రతీకార డ్రామాలో తన కూతురుకు న్యాయం కోరుతూ ఆగ్రహావేశాలు కలిగిన తల్లి పాత్రలో ఆమె ప్రదర్శించిన నటనకుగాను ఈ అవార్డును ప్రకటించారు. కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో 54 ఏళ్ల వయస్సులో శ్రీదేవి మరణించారు. 'మిస్టర్ ఇండియా' చిత్రంలో శ్రీదేవితో కలిసి కపూర్ పని చేశారు. ఉత్తమ నటిగా శ్రీదేవి పేరును ప్రకటించిన విషయం తెలిసిన శ్రీదేవి భర్త బోనీకపూర్ భావోద్వేగానికి గురయ్యారు. అయితే 70, 80వ దశకంలో హిందీ సినిమాల్లో ప్రముఖ నటుడుగా వెలుగొందిన వినోద్ ఖన్నా భారతీయ సినిమా అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే 49వ అవార్డు గ్రహీత అయ్యారు. పృథ్వీకపూర్ తర్వాత మరణాంతరం ఈ అవార్డుతో గౌరవించబడిన రెండో నటుడు వినోద్ ఖన్నానే.

**అవార్డుల ఇలా...**

జాతీయ సినీ అవార్డులలో ఒక గ్రామీణ బాలిక సంగీత ఆకాంక్షలు కథాంశంగా నిర్మించిన రీమా దాస్ అస్సామీ చిత్రం 'విలేజ్ రాక్‌స్టార్స్' ఉత్తమ చిత్రంగా ఎంపికయ్యింది.




దీంతోపాటు ఉత్తమ బాల నటిగా(భనితదాస్), ఎడిటింగ్, బెస్ట్ లోకేషన్ సౌండ్ రికార్డిస్టలలో కూడా అవార్డులు వరించింది. మళయాళ చిత్రం 'భయానకం'గాను జయరాజ్ ఉత్తమ దర్శకుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ చిత్రానికి ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత, ఉత్తమ సినిమాటోగ్రఫీ అవార్డులు దక్కాయి. బెస్ట్ క్యాస్టూమ్, మేకప్, స్పెషల్ జ్యూరీ వంటి వివిధ కేటగిరిలలో అవార్డులకు ఎంపికైనా కౌశిక్ గంగూలీ బెంగాలీ చిత్రం 'నగర్ కీర్తన'లో నటించిన రిద్ధీ సేన్ ఉత్తమ నటుడుగా ఎంపికయ్యారు. ఆస్కార్ విన్నింగ్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ తమిళ చిత్రం హిందీ మామ్ లో ఉత్తమ బ్యాక్ గ్రౌండ్‌స్కోరు, తమిళ చిత్రం కాట్రు వెలియిదాయ్‌లో ఉత్తమ సంగీత దర్శకుడి అవార్డును దక్కించుకున్నారు. జస్రీ భాషలో నిర్మించిన 'సింజర్'కు ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా పంపాలీకి ఇందిరాగాంధీ అవార్డు లభించింది. స్పెషల్ ఎఫెక్ట్స్, యాక్షన్ డైరెక్షన్‌తో పాటు పరిపూర్ణ వినోద చిత్రం బహుబలి-2 ఉత్తమ ప్రజాదరణ చిత్రం అవార్డును దక్కించుకుంది. ఉత్తమ తెలుగు చిత్రం అవార్డుకు 'ఘాజీ', ఉత్తమ మలయాళీ చిత్రంగా టేకాఫ్, ఉత్తమ తమిళ చిత్రంగా హెబ్బెట్టు రామక్క, ఉత్తమ కన్నడ చిత్రంగా మయురాక్ష, ఉత్తమ మరాఠి చిత్రంగా కచ్చా లింబూ, మరాఠి చిత్రం 'మహోర్య' ఉత్తమ బాలల చిత్రం అవార్డుకు ఎంపికయ్యాయి.




# కర్ణాటకాలో గెలుపెవరిది ?


ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య




బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, (కుడి వైపు చివర)యడ్యూరప్ప

ఎట్టి పరిస్థితుల్లోనూ దక్షిణాదిలో బీజేపీకి అవకాశం ఇవ్వకూడదని కాంగ్రెస్, ఎలాగైనా దక్షిణాదిలో కాలుమోపాలని బీజేపీ పోటాపోటీగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రచారం అన్నాక ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటే. యడ్యూరప్ప బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థికాగ, సిద్ధరామయ్యంత అవినీతి ముఖ్యమంత్రి ఎక్కడా లేడంటూ అనబోయి యడ్యూరప్పంత అవినీతి ముఖ్యమంత్రి ఎక్కడా లేదని అమిత్ షా అనడంతో బీజేపీ గొంతులో పచ్చివెలగకాయి పడినట్లయింది. దీన్ని అదునుగా తీసుకున్న కాంగ్రెస్ తమ గురించి బీజేపీయే ప్రచారం చేస్తోందని ఉబ్బితబ్బిబవుతోంది. ఇంతకు ముందు చీటికి మాటికి కర్ణాటకలో కాలుమోపి కాషాయ దళాలను రెచ్చగొట్టి వెళ్లే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ గత ఐదు సార్లు అత్యధిక మెజారిటీతో గెలిచిన గోరఖ్‌పూర్ పార్లమెంటు స్థానాన్ని చేజార్చుకుని తెల్లముఖం వేయడంతో ఆరాష్ట్ర కాంగ్రెస్‌కు కొంత ఊరట. హిందువులను ఆకట్టుకోవడం కోసం రాహుల్ తన ఎన్నికల ప్రచారంలో గుడులు, గోపురాలు సందర్శించుకోవడ మేకాకుండా మఠాధిపతుల ఆశీర్వాదాలు కూడా తీసుకున్నారు. పనిలో పనిగా సీఎం సిద్ధరామయ్య లింగాయతులు, వీరశైవులను ప్రత్యేక మైనార్టీ మతంలో చేర్చారు. రాష్ట్రంలో వీరి ఓట్లు ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు.

సిద్ధరామయ్య మాజీ ప్రధాని దేవెగౌడ అధినాయకత్వంలోని జేడీఎస్‌కు కలసి పనిచేద్దామని, 50 సీట్లు పైబడి స్థానాలు సాధిస్తే జేడీఎస్ కే ముఖ్యమంత్రి పదవని బంపర్ ఆఫర్ కూడా ఇచ్చారు.


కుడి నుంచి జేడీయూ అధినేత దేవెగౌడ, కుమారుడు కుకుమార స్వామి

ఒకవేళ అంతగా రాకపోయినా కీలకపదవులు ఇస్తామన్నారు. అయినా జేడీఎస్ వ్యవస్థాపకుడ దేవెగౌడ, ఆయన మూడవ కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి బీఎస్పీతో కలసి బరిలో దిగడానికే నిశ్చయించుకున్నారు. మొదట బీజేపీతో చెలిమికట్టాలని అనుకున్నా దేశవ్యాప్తంగా ఆపార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత, రాహుల్ అపరిపక్వ ఆలోచనా ధోరణితో గౌడ వెనక్కు తగ్గారు. 2006లో బీజేపీ మద్దతుతో కుమారస్వామి 20నెలలు ముఖ్యమంత్రిగా కొనసాగారు. కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా రణరంగంలో ఉండగా, రాహుల్‌గాంధీ తుమ్‌కుర్‌లో భారీ బహిరంగ సభకంటే ఎక్కువగా కుమారస్వామి సభలకు జనం హాజవ్వడం కాంగ్రెస్‌ను కలవరపెడుతోంది. ప్రస్తుత ఎన్నికల్లో అధికారంలోకి రాకుంటే జేడీఎస్‌ను జనం గుర్తించరని వారికి బాగా తెలుసు. దీంతో శక్తియుక్తులన్నీ ఈ ఎన్నికల్లో ప్రదర్శించనున్నారు. ఇందులో భాగంగా చిరంజీవిని కూడా ప్రచారంలో వుపయోగించాలనుకుంటున్నారు. దేవగౌడ కుమారుడు నిఖిల్ గౌడ్ 'జాగ్వార్' సినిమాతో తెలుగు సినిమాల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆయన్ను హీరో చేసి ఆపై రాజకీయాల్లోకి తీసుకురావాలన్నది కుమార స్వామి ఎత్తుగడ.

బీజేపీకూడా జేడీఎస్ విజయాన్నే కాంక్షిస్తోంది ... ఎంతైనా ఒకప్పటి మిత్ర పార్టీకదా.. రెండూ కలసినా దక్షిణాదిలో కూడా కాలు మోపవచ్చని భావిస్తోంది 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటకలో 75 స్థానాల్లో కాంగ్రెస్-జేడీఎస్ బాహాబాహీ తలపడనున్నాయి. బెంగళూరు శివారు ప్రాంతాలు, హసనూర్, మండ్య, మైసూరు, తుమ్‌కూర్‌ల్లో గౌడ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటంతో జేడీఎస్‌కు బలమైన కోటగా ఉన్నాయి. ఐదునెలల క్రిందటే గుండె ఆపరేషన్ చేయించుకున్న కుమారస్వామి ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

కర్ణాటకలో మొత్తం 35లక్షల మంది తెలుగువారు ఉండగా,హైదరాబాద్ -కర్ణాటక సరిహద్దుల్లో 5 లక్షలమంది ఉన్నారు. బళ్లారిలో రెడ్డి సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. మరో 12 అసెంబ్లీ స్థానాల్లో కమ్మసామాజిక వర్గ ప్రభావం ఉంటుంది. పార్లమెంటు సాక్షిగా ప్రకటించిన ప్రత్యేక హోదాను, విభజన చట్టంలోని హామీలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయకపోవడంతో అక్కడ తెలుగువారంతా బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వేసే పరిస్థితి ఉంది. దీంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అధికారపార్టీ మంత్రులు కూడా బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడంతో బీజేపీకి ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఎన్నికలు జరగనున్నరాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం కర్ణాటకకు రూ.2.19కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. మేమిచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టడం లేదని, సిద్దరామయ్య అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతూ చేతికి రూ. 70 లక్షల వాచ్ పెట్టుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది.

సిద్దరామయ్య ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు, బాధ్యతలు పెంచుతూ సాధికారతను విస్తరింపచేసిందని, పీఆర్ఐలో 50శాతం మహిళలకు కేటాయించిందని బెంగళూరు ఐఐఎం - బీ సంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రీయ ఇ- మార్కెట్లో 48 లక్షలమంది రైతుల నమోదు తో 2015-16ల్లో 38 శాతం లాభాలు ఆర్జించారని ఆ సంస్థ కితాబిచ్చింది. కృషిభాగ్య, కృషిహోండాల పథకాల్లో వర్షపునీటిని పొదుపు చేస్తున్నారని,

**బీజేపీ 72 మంది అభ్యర్థులను ప్రకటించగానే తిరుగుబాటుదార్లు, అసమ్మతివర్గం ఆందోళనలు చెలరేగాయి. సర్వే ప్రకారం కాంగ్రెస్ 90 నుంచి 101 సీట్లు, బీజేపీ 78 నుంచి 86, జేడీఎస్ 34 -43, ఇతరులు 4 నుంచి 7 సీట్లు గెలుపొందే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. ఫలితాల తర్వాత జేడీఎస్ కీలకంగా మారుతోంది.**

దేశంలోని 60 శాతం బయోటెక్ పరిశ్రమలు రాష్ట్రంలో ఉన్నాయని, ఎలివేటర్ 100 కార్యక్రమాల ద్వారా 111 స్టార్టప్‌లు, 1,400 పరిశ్రమలు నెలకొల్పారని ఐఐఎం తెలిపింది. రాష్ట్రంలోని 6,000 గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాడ్‌బాండ్ వైఫై సౌకర్యం కల్పించింది. ఒక్క బెంగళూరులోనే 132 ఇందిరా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, అన్ని వర్గాలకు రూ. 5కు టిఫిన్ రూ. 10కు భోజనం అందిస్తున్నారు. మాతృపూర్ణ పథకంలో నెలకు 25 రోజులపాటు రాష్ట్రంలోని 12 లక్షల మంది గర్భిణీ, పాలిచ్చే తల్లులకు పోషకాహారం అందిస్తున్నారు. క్షీర భాగ్య పథకంలో 6 నెలల నుంచి 6 ఏళ్ల పిల్లలకు 200 మిలీ పాలను అందిస్తున్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు వారంలో 5 రోజులు గుడ్డును అందచేస్తున్నారు. సిద్దరామయ్య నేతృత్యంలో అమలవులవుతున్న ఈ పథకాలన్నీ ప్రజలకు సంతృప్తి కలిగించాయో లేదో మే 15న వెల్లడయ్యే ఫలితాల్లో తెలుస్తుంది. ఏది ఏమైనా రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే అది సిద్దరామయ్య కష్టంగానే భావించాల్సి వస్తుంది. రాష్ట్రంలో 33 శాతం మంది సిద్దరామయ్యను ముఖ్యమంత్రిగా ఆమోదిస్తున్నారు. రాహుల్ తిరిగి ప్రచారం చేసిన ఏరాష్ట్రం ఆయన ఇమేజ్‌తో విజయం సాధించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు.

ప్రస్తుతం కాంగ్రెస్ 122 స్థానాల్లో, బీజేపీ 43 స్థానాలు కలిగి ఉన్నాయి.2018 ఎన్నికల్లో త్రికోణ పోటీలో బీజేపీ, జేడీఎస్‌లు కలిస్తే కాంగ్రెస్ కంటే ఒక్కసీటు ఎక్కువ వచ్చినా విలువలు లేని బీజేపీ కర్ణాటకాలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం. గోవాలోనూ మణిపూర్‌లోనూ బీజేపీ ఈ విధంగానే అధికారం చేజిక్కించుకున్న విషయం తెలిసిందే.

– బోస్

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com